## అధ్యాయము 27

# ప్రతిజ్ఞలు మరియు విలువలు

27వ అధ్యాయము గూర్చి అత్యంత అయోమయం కలిగించే విషయం దానిని పుస్తకము యొక్క చివరన ఉంచడం. 26వ అధ్యాయం నిబంధనతో జతచేయబడియున్న దీవెనలు శాపములను అందించినది; ఆ అధ్యాయము, అతిముఖ్యముగా ఆఖరి వచనం, పుస్తకమునకు ఒక ఆదర్శవంతమైన ముగింపుగా ఉన్నది. అయితే, అప్పుడు, ఎందుకు ఈ అధ్యాయమును ఇక్కడ జతచేయబడినది?

ఒక సమాధానం ఏదనగా లేవీయకాండము యొక్క ప్రసంగాలు కాలక్రమానుసారంగా - మోషేతో దేవుడు మాట్లాడిన క్రమములో ఏర్పాటుచేయబడినవి. ఒకవేళ అలా అయితే, ఒక విశ్వాసి, "దేవుడు ఈ ఆజ్ఞలను ఆయన కోరుకొనిన చోట ఉంచాడు, మనము మరియేదియు తెలిసికొనవలసిన అవసరం లేదు. వాటిని కేవలం మనము అర్థము చేసికోవాలి" అని చెప్పవచ్చు. ఇలాంటి వైఖరిలో విలువ ఉంటుండగా, బైబిలు యొక్క సంప్రదాయవాద విద్యార్థులు దేవుడు తన ప్రత్యక్షత ఇవ్వడంలో వాడిన నిర్మాణాలను విశ్లేషించడంలో ఇంకను ఆసక్తి కలిగియున్నారు.

అనేకమంది 27వ అధ్యాయము 26వ అధ్యాయములోనున్న వాతావరణ పరిస్థితులను అనుసరించి ఒక అనుబంధముగా పరిగణించాలని సూచించారు.[1] ఒక అనుబంధముగా ఎందుకు ఈ నియమాలు విషయము యొక్క ప్రధాన భాగమునకు జతచేయబడినవి? ఒక అవకాశము ఏదనగా, అధ్యాయము చాల భాగమునకు, యెహోవాకు స్వచ్ఛందంగా చేయబడిన ప్రతిజ్ఞలతో వ్యవహరిస్తుంది, అవసరమైన బలులు అర్పణలకు సంబంధించిన మొదటి ఇరవై-ఆరు అధ్యాయాలలో కనుగొనబడిన ఆజ్ఞలలలో చాలా వాటికి విరుద్ధంగా ఉంటుంది. ఇశ్రాయేలీయులు చేయవలసిన ఆజ్ఞల యొక్క బయల్పాటును పూర్తిచేసి, యెహోవా ఒక అవసరత కానిది - ప్రతిజ్ఞలు చేయడం అనేదానిని గూర్చి సూచనలు ఇచ్చాడు.[2]

Gordon J. Wenham సూచించిన ఇతర అవకాశాలు ఆఖరి రెండు అధ్యాయాలు ఒకే అంశముతో జతచేయబడియున్నవని ప్రతిపాదించాడు. 26వ అధ్యాయము ఒకవేళ ఇశ్రాయేలు ఆయన ఆజ్ఞకు లోబడిన లేక లోబడకపోయిన, దేవుడు వాగ్దానము చేసినది, లేక ప్రతిజ్ఞ చేసినది వర్ణిస్తుంది; 27వ అధ్యాయము మానవులు దేవునికి చేయు ప్రతిజ్ఞల గూర్చి. తరువాత రెండు అధ్యాయాలు దేవుని యొక్క ప్రతిజ్ఞలకు సంబంధించి యుంటుండగా, చివరిది ఒక మనుష్యుని యొక్క ప్రతిజ్ఞలపై కేంద్రీకృతమైయున్నది.[3]

మరియొక చిత్రము పుస్తకము యొక్క చివరి మూడు అధ్యాయాలను ఒక

ఉపభాగముగా చూస్తుంది. ఈ ప్రతిపాదన ప్రకారం, 25వ అధ్యాయం "సునాద సంవత్సరం" పరిచయం చేస్తుంది మరియు 27వ అధ్యాయము ఆ అంశమునకు తిరిగివెళ్తుంది. 25, 26 అధ్యాయాలు ఆరంభములో "సీనాయి పర్వతము" యొక్క ప్రస్తావన చేత (25:1) మరల చివరన జతగా కలపబడినవి (26:46). 26వ అధ్యాయము ఆ భాగమునకు ఒక ఆదర్శవంతమైన కేంద్ర విభాగము అందిస్తుంది. ఈ ఆలోచనను వివరిస్తూ, Roy Gane 26వ అధ్యాయమును చివరన ఉంచుటకు బదులుగా 25 నుండి 27 అధ్యాయాల మధ్యన ఉంచడం "పురాతన హెబ్రీయులు ఎవరైతే తరచుగా వారి అత్యంత బలమైన సాహిత్య వ్యక్తీకరణలను సాహిత్య నిర్మాణాల మధ్య ఉంచుదురో, వారి దృష్టికోణం నుండి కళాత్మకంగా తృప్తిగా ఉండవచ్చు" అని చెప్పాడు.[4]

వాటి స్థానము పుస్తకము చివరన ఉంచుట కొరకు కారణమేదైనా, ఈ అధ్యాయంలో ఉన్న శాసనాలు, మొదట, ఇశ్రాయేలీయుల చేత చేయబడిన ప్రతిజ్ఞలకు (వ్యక్తులు, జంతువులు, ఆస్తి యొక్క ప్రతిజ్ఞలు) మరియు, రెండవదిగా, ఒక ప్రతిజ్ఞలో జతచేయబడలేని విషయాలకు సంబంధించియుంటాయి. ఒక ప్రతిజ్ఞ అనగా ఒకరు దేవుడు ఒకవేళ తనను తన లక్ష్యము సాధించునట్లు చేసినప్పుడు దేవునికి ఏదైనా ఇచ్చుటకు చేసిన ఒక వాగ్దానము.[5] ప్రతిజ్ఞలు ఎల్లప్పుడు స్వచ్ఛందముగా దేవుని ఆజ్ఞలలో ఏదియు ఆయన ప్రజలు ఒక ప్రతిజ్ఞ చేయుటకు అవసరంలేదు అన్నట్లు ఉంటాయి. అయితే, ధర్మశాస్త్రము ప్రతిజ్ఞలకు సంబంధించి నియమాలను ఉంచినది - మరిముఖ్యమైన నియమము ఒకవేళ ఒకరు ఒక ప్రతిజ్ఞ చేస్తే దానిని తప్పక పాటించాలి. ఈ అధ్యాయములో కనుగొనిన ఆజ్ఞల అవసరత ప్రతిజ్ఞలు చేయడం దేవుని ప్రజల మధ్య ఒక సాధారణ అలవాటు అని సూచిస్తుంది.

అధ్యాయము చాలా వరకు దేవునికి మ్రొక్కుకొనిన విషయాల యొక్క విలువను గూర్చి. ఒకరు దేవునికి ఏదైనా ఇస్తానని ఒక వాగ్దానం చేసినప్పుడు, మ్రొక్కుబడి చేసిన అసలైన వస్తువునకు బదులుగా, అతడు తరచుగా దాని యొక్క విలువను వెలగా తీసికొనివస్తాడు. స్పష్టముగా, ప్రతిజ్ఞ చేయబడిన వస్తువుల కొరకు ప్రత్యామ్నాయముగా వెండి అనేది సాధారణ ఆచారం. అందువలన, యెహోవాకు ఒక వ్యక్తి ప్రతిజ్ఞ చేయబడిన దానికి బదులుగా ధనముచేత మ్రొక్కుబడి పరిపూర్ణము చేసినప్పుడు దానిని ఎలా విలువకట్టాలి అనే దానిని గూర్చి సూచనలు ఇవ్వడం అవసరము.

వ్యక్తులు, జంతువులు, ఇళ్లు, పొలాలు యొక్క విలువ గూర్చి ఇక్కడ సూచనలు ఇవ్వబడినవి. చివరిగా, ప్రతిజ్ఞలలో కలపకూడనివి దేవునికి అర్పించు అర్పణలకు సంబంధించి ఆజ్ఞలు ఇవ్వబడినవి.

## దేవునికి అంకితంచేసికొనిన ప్రజల యొక్క విలువ (27:1-8)

**1మరియు యెహోవా మోషేకు ఈలాగు సెలవిచ్చెను 2- నీవు ఇశ్రాయేలీయులతో ఇట్లనుము - ఒకడు విశేషమైన మ్రొక్కుబడి చేసినయెడల నీవు నిర్ణయించిన వెలచొప్పున వారు యెహోవాకు దాని చెల్లింపవలెను. 3నీవు నిర్ణయింపవలసిన వెల**

**యేదనగా, ఇరువది ఏండ్లు మొదలుకొని అరువది ఏండ్ల వయస్సు వరకు మగవానికి పరిశుద్ధస్థలముయొక్క తులమువంటి యేబది తులముల వెండి నిర్ణయింపవలెను. [4]ఆడుదానికి ముప్పది తులములు నిర్ణయింపవలెను. [5]అయిదేండ్లు మొదలుకొని యిరువది ఏండ్లలోపలి వయస్సుగల మగవానికి ఇరువది తులముల వెలను, ఆడుదానికి పది తులముల వెలను నిర్ణయింపవలెను. [6]ఒక నెల మొదలుకొని అయిదేండ్లలోపలి వయస్సుగల మగవానికి అయిదు తులముల వెండి వెలను ఆడుదానికి మూడు తులముల వెండి వెలను నిర్ణయింపవలెను. [7]అరువది ఏండ్ల ప్రాయముదాటిన మగవానికి పదునైదు తులముల వెలను ఆడుదానికి పది తులముల వెలను నిర్ణ యింపవలెను. [8]ఒకడు నీవు నిర్ణయించిన వెలను చెల్లింపలేనంత బీదవాడైన యెడల అతడు యాజకుని యెదుట నిలువవలెను; అప్పుడు యాజకుడు అతని వెలను నిర్ణయించును. మ్రొక్కుకొనిన వాని కలిమి చొప్పున వానికి వెలను నిర్ణయింపవలెను.**

మ్రొక్కుబడులను గూర్చి యెహోవా యొక్క వర్తమానము ఆయనకు వాగ్దానము చేసిన వ్యక్తుల యొక్క విలువను విడిపించుటకు సంబంధించిన సూచనతో ఆరంభిస్తుంది. ఈ వాక్యభాగము ఒక ఇశ్రాయేలీయుడు కొన్నిసార్లు ఒక వ్యక్తిని యెహోవాకు ఇచ్చుటకు మ్రొక్కుకోవడం ఊహిస్తుంది. అలాంటి మ్రొక్కుబడుల యొక్క రెండు ఉదాహరణలు సాధారణంగా ఉదహరించబడినవి: యెహోవాకు తన కుమార్తె యొక్క అర్పణతో ముగించబడిన యెఫ్తా యొక్క ప్రతిజ్ఞ (న్యాయాధిపతులు 11:30-40) హన్నా తనకు పుట్టబోయే కుమారుని (సమూయేలు) దేవునికి ఇవ్వడం (1 సమూ. 1:11). అయితే, ఈ అధ్యాయంలో పరిగణించబడిన ప్రతిజ్ఞలలో ఈ సందర్భాలలో ఏది క్లిష్టము అనేది అనుమానాస్పదము. స్పష్టముగా, దేవుడు మానవ బలిని ఎన్నడు ఆమోదించలేదు.[6] ఇంకా, కొందరు వ్యాఖ్యాతలు ఈ అధ్యాయములో వ్యక్తుల యొక్క ప్రతిజ్ఞలను వ్యక్తిగతముగా దేవునికి సేవచేయుటకు ఇచ్చుటకు వాగ్దానాలుగా చూసినప్పటికీ (హన్నా సమూయేలును యెహోవాకు ఇచ్చినట్లుగా), అలాంటి ఒక ఆచారం అసాధారణము. ఆ తరువాత, ప్రత్యక్ష గుడారము ఆరాధనకు సంబంధించి దేవునికి మ్రొక్కుబడి చేసికొనిన వ్యక్తులను పనిలో ఉంచుటకు సరిపడినంత బాధ్యతలు లేవు (అది "ప్రతిష్ఠించబడనిప్రజలు" చేత చేయబడుతుంది). అందువలన, వ్యక్తులకు సంబంధించిన ప్రతిజ్ఞలు వాగ్దానము చేయబడిన ఒక వ్యక్తి అర్పించబడుట లేక పరిశుద్ధ దేవాలయములో ఒక జీవితకాలము కొరకు ఉద్యోగములో నియమింపబడుట కాకుండా కొంత మొత్తము ధనము దేవునికి ఇవ్వబడేది అని గ్రహించవచ్చు.[7]

**వచనములు 1, 2.** ప్రజలు దేవునికి వాగ్దానము చేసినదానికి సూచనలు ఈ ఆజ్ఞలు **యెహోవా** వద్దనుండి వచ్చెనని ఇశ్రాయేలీయులకు **మోషే** ద్వారా ఇవ్వబడినవని సూచిస్తూ ఆరంభమవుతాయి. ఈ అధ్యాయము **ఇశ్రాయేలీయులకు** సంబోధించినప్పటికీ (సాధారణముగా ఇశ్రాయేలీయులు), మధ్యమ పురుషము యొక్క వాడకం (27:2, 3లో ఉన్నట్లుగా, "నీయొక్క") ఈ కట్టడల కొరకు ప్రాథమిక ప్రేక్షకులు, వాక్యములో నున్న విలువలను కట్టుటకు బాధ్యులైన, యాజకులు అని

సూచిస్తుంది (27:12).

యెహోవా క్రమబద్ధీకరించబడుట కొరకు ఒకరకమైన ప్రతిజ్ఞ ఆయన వర్ణించాడు. NASB ఆ ఆజ్ఞను 2వ వచనములో, "ఒక వ్యక్తి ఒక కష్టమైన ప్రతిజ్ఞను చేసినప్పుడు, అతడు యెహోవాకు చెల్లింపవలసిన వ్యక్తుల యొక్క నీ విలువ ప్రకారం అతడు వెలకట్టాలి[8]" అని అనువదించినది. ఈ స్థితి అర్థము చేసికొనుటకు కష్టము మరియు బహుశా ఇతర సంస్కరణలలో పఠనమునకు తక్కువస్థాయి అయివుండవచ్చు. NRSV, "ఒక వ్యక్తి యెహోవాకు ఒక మానవునికి సమానమగు దానికి సంబంధించి ఒక స్పష్టమైన ప్రతిజ్ఞ చేసినప్పుడు" అని కలిగియుంది. NIV, "ఒక వ్యక్తిని యెహోవాకు సమానమైన వెల ఇచ్చుట చేత అర్పించుటకు ఒకవేళ ఒక ప్రత్యేకమైన ప్రతిజ్ఞ చేస్తే" అని అనువదిస్తుంది. NAB, "ఎవరైనా ఒకరు లేక ఎక్కువమంది యెహోవాకు అర్పించుట యొక్క ఒక ప్రతిజ్ఞను పరిపూర్ణము చేసినప్పుడు, వారు ఒక నిర్ణయించబడిన వెల చేత విడిపింపబడాలి" అని చెప్పుచున్నది. వచనము 2, అప్పుడు, మొదటి వాక్యభాగములో ముగించవలసిన అంశమును పరిచయం చేస్తుంది.

**వచనములు 3-7.** యెహోవ ఆయనకు అర్పించుకొనిన ప్రతి వ్యక్తిని వారు ఎలా వెల కట్టాలో యాజకులకు చెప్పుటకు కొనసాగించాడు. వాక్యము ఆ వెల **పరిశుద్ధస్థలము యొక్క తులముపై** ఆధారపడి ఉండాలి. స్పష్టముగా, ఒక అధికారిక "తులము" బరువు పరిశుద్ధస్థలములో అలాంటి లావాదేవీలలో సరియైన మొత్తములో వెండి మార్పిడికి హామీగా ఉంచబడినది. **వెల** వయస్సు లింగము ప్రకారము మారుతుంది. వ్యక్తుల యొక్క విలువలు నాలుగు వయస్సు విభాగాలుగా తెలియజేయబడినవి:

*20 సం. నుండి 60 సం. వరకు -*
పురుషులు: 50 తులములు స్త్రీలు: 30 తులములు
*5 సం. నుండి 20 సం. వరకు -*
పురుషులు: 20 తులములు స్త్రీలు: 10 తులములు
*1 నెల నుండి 5 సం. వరకు -*
పురుషులు: 5 తులములు స్త్రీలు: 3 తులములు
*60 సం. నిండినవారు ఆపైన -*
పురుషులు: 15 తులములు స్త్రీలు: 10 తులములు

కొందరు దానికి అభ్యంతరం చెప్పవచ్చు, ఎందుకంటె ప్రతి విభాగంలో పురుషులు అత్యధిక వెల చేత వెలకట్టబడియున్నారు, వెలకట్టడం స్త్రీలకు వ్యతిరేకంగా వివక్షకలిగి మరియు స్త్రీలు పురుషులంత విలువైనవారు కాదని సూచిస్తుంది. అయితే, ఈ నియమాలు పొలములలో పనిచేయుటకు అవసరమైన శారీరక బలము ఒక బహుమతికి ఇవ్వబడు, వ్యవసాయ సమాజమునకు అన్వయించబడతాయి.[9] అందువలన, ఈ చట్టము యొక్క ఉద్దేశాల కొరకు, వ్యక్తులు కుటుంబము మరియు సమాజముపై వారి ఆర్థిక ప్రభావము ప్రకారం వెలకట్టబడియున్నారు. ఆహారము ఉత్పత్తి చేయుటలో - నాటడం కోయడం మరియు జంతువులను సంరక్షించడం ద్వారా

- అత్యంత ప్రాముఖ్యమైనవారు పురుషులు, అందువలన వారు స్త్రీలకన్నా అత్యధికముగా వెలకట్టబడియున్నారు. అదే కారణం బట్టి, జీవితం యొక్క ప్రధాన కాలములో నున్న పురుషులు (ఇరవై నుండి అరవై సంవత్సరముల వయస్సుగలవారు) యవ్వనులు మరియు వృద్ధులైన పురుషులకన్నా ఒక అత్యధిక వెలవద్ద విలువకట్టబడియున్నారు.

**వచనము 8.** ప్రతి విభాగములో ఒక వ్యక్తి ఎలా వెల నిర్ణయించబడాలో స్పష్టము చేసిన తరువాత, ధర్మశాస్త్రము ఈ నియమాలకు ఒక మినహాయింపు అందించినది. ఈ వచనము **నిర్ణయించిన వెలను చెల్లింపలేనంత బీదవాని** గూర్చి మాటలాడుచున్నది. అలాంటి ఒక వ్యక్తి **యాజకుని** వద్దకు, ఆ బీదవాని **కలిమి** చొప్పున వెల నిర్ణయించుటకు కొనిపోబడతాడు. మరియొక మాటలలో, యాజకుడు మ్రొక్కుబడి నుండి విడిపింపబడుటకు ఈ వ్యక్తి చెల్లించవలసిన వెలను తగ్గించవచ్చు. అయినా, ఈ యాజకుడు. ఆ బీదవాని యొక్క పరిస్థితులను ఖచ్చితముగా తీర్పుతీర్చగలిగి యుండాలి అందునుబట్టి నిర్ణయించిన వెల బదులుగా అతని కొరకు ఒక న్యాయమైన ధరకు అతడు చేరుకొంటాడు.

వ్యక్తులు వాగ్దానము చేసిన దానికి బదులుగా ధనము దేవునికి చెల్లించబడుతుంది. మరియొక మాటలలో, అది యాజకులకు యెహోవా యొక్క పరిచర్యలో వారి వాడకము కొరకు ఇవ్వబడుతుంది.

## దేవునికి అర్పించబడిన జంతువుల యొక్క వెల (27:9-13)

**9యెహోవాకు అర్పణముగా అర్పించు పశువులలో ప్రతిదానిని యెహోవాకు ప్రతిష్ఠితముగా ఎంచవలెను. 10అట్టిదానిని మార్చకూడదు; చెడ్డదానికి ప్రతిగా మంచిదానినైనను మంచిదానికి ప్రతిగా చెడ్డదానినైనను, ఒకదానికి ప్రతిగా వేరొకదానిని ఇయ్యకూడదు. పశువుకు పశువును మార్చినయెడల అదియు దానికి మారుగా ఇచ్చినదియు ప్రతిష్ఠితమగును. 11జనులు యెహోవాకు అర్పింప కూడని అపవిత్ర జంతువులలో ఒకదానిని తెచ్చినయెడల ఆ జంతువును యాజకుని యెదుట నిలువబెట్టవలెను. 12అది మంచిదైతేనేమి చెడ్డదైతేనేమి యాజకుడు దాని వెలను నిర్ణయింపవలెను; యాజకుడవగు నీవు నిర్ణయించిన వెల స్థిరమగును. 13అయితే ఒకడు అట్టిదానిని విడిపింప గోరినయెడల నీవు నిర్ణయించిన వెలలో అయిదవవంతు వానితో కలుపవలెను.**

ఈ వాక్యభాగము మ్రొక్కుబడి చేసికొనినవాడు ఒక వ్యక్తి కాకుండా ఒక జంతువును ప్రతిజ్ఞ చేయు అవకాశము ఉన్నదని చెప్పుచున్నది. యెహోవా ఆయనకు వాగ్దానము చేయగలిగిన రెండు రకాల జంతువులను నియమించాడు: దేవునికి బలులుగా అర్పించగలిగినవి అర్పించలేనివి.

**వచనములు 9, 10.** వాక్యము మొదట **యెహోవాకు** ఒక అర్పణముగా అర్పించు **ఒక పశువుతో** వ్యవహరిస్తుంది (ఒక గొర్రె, ఒక మేక, లేక ఒక ఎద్దు వంటివి). నియమము ఏమిటంటే అలాంటి పశువులు, ఒకసారి మ్రొక్కుకొనిన తరువాత,

యెహోవాకు చెంది తద్వారా **పరిశుద్ధము.** ఒకరు ఆ పశువును **మార్చకూడదు లేక వేరొకదానిని ఇయ్యకూడదు** (దానికొరకు ఒక ద్రవ బహుమానము ప్రత్యామ్నాయముగా కూడ నిషేధం). ఒకవేళ ప్రతిజ్ఞ చేసిన వ్యక్తి మరియొక **పశువును** ముందుగా ప్రతిజ్ఞ చేసినదానికి ప్రత్యామ్నాయముగా ఇస్తే, అప్పుడు రెండు పశువులు దేవునికి చెందియుంటాయి. అతడు **ఒక చెడ్డదానిని** (ఒక సన్నని గొర్రె వంటిది) **ఒక మంచి దానికి** (ఒక క్రొవ్విన గొర్రె) మార్పిడి చేయుటకు ప్రయత్నించిన, లేక అతడు ముందుగా ప్రతిజ్ఞ చేసినదానికన్నా మరింత శ్రేష్ఠమైన ఒక పశువును ఇవ్వాలని కోరుకొనిన ఇది సత్యము కావచ్చు. యెహోవాకు చెందిన పశువు (లేక పశువులు) యాజకులకు ఇవ్వబడి అర్పణముగా అర్పించబడతాయి.

**వచనములు 11-13.** తరువాత, దేవుడు ఇశ్రాయేలీయులు ఒక అర్పణగా అర్పించలేని **ఒక అపవిత్ర జంతువును** కూడ ప్రతిజ్ఞ చేయవచ్చని చెప్పాడు. అనేకమంది వ్యాఖ్యాతలు ఈ ప్రస్తావన ఒక గాడిద, ఒక ఒంటె, లేక ఒక గుఱ్ఱం వంటి ఒక అపవిత్ర జంతువునకని ఆలోచిస్తారు. మరియొకవైపు Harrison, ఆ వాక్యభాగము "కళంకము" కలిగియుండుట వలన అపవిత్రమైన పశువులకు సూచించబడినదని నమ్మాడు. అలాంటి పశువులు, అవి గొర్రెలు, మేకలు లేక పశువులు అగుట వలన ఒక అర్పణగా అర్హతపొందినప్పటికీ, "కళంకము" కలిగియుండుట వలన అర్పణ చేయబడవు.[10] పరిశుద్ధస్థలము వద్ద ఒకవేళ ఒక అపవిత్రమైన జంతువు **యాజకునికి** ఇవ్వబడితే అది దేనికొరకు మంచిగా ఉంటుంది (27:11)? అతడు దానిని వ్యక్తిగతంగా ఉపయోగించుకొనగలిగి యుండవచ్చు, లేక అతడు దానిని ప్రత్యక్ష గుడారము యొక్క ఖర్చుల కొరకు సహాయపడుటకు అమ్మవచ్చు.

ఒకవేళ ఒక ఇశ్రాయేలీయుడు అలాంటి ఒక పశువును యెహోవాకు అతడు చేసిన ప్రతిజ్ఞలో భాగముగా ఇస్తే, దాని యొక్క వెల **యాజకుని** చేత నిర్ణయించబడుతుంది (ఎవరైతే ప్రత్యక్షముగా రెండవ వ్యక్తిలో సంబోధించబడినారో: **నీవు, యాజకుడు**). ఈ వెల యొక్క ఉద్దేశముల కొరకు, యాజకుడు అది **మంచిదా** లేక **చెడ్డదా** లేక, దానిమధ్యన ఒకచోట అని నిర్ణయించవచ్చు. పునరావృతమగు హెబ్రీ పదము בֵּין (*బయిన్*), **కాని . . . లేక**, అక్షరాల అర్థము "మధ్యన" (27:12).

ధర్మశాస్త్రము, ఒక నియమముగా, అలాంటి ఒక పశువు, ఒకసారి ప్రతిజ్ఞ చేయబడితే, దానిని యెహోవాకు మ్రొక్కుబడి చేసిన ఆ వ్యక్తి చేత అది విడిపింపబడకూడదు అని చెప్పుచున్నది. అయితే, ఒకవేళ అతడు **దానిని విడిపింపగోరిన యెడల**, యాజకులకు నిర్ణయించిన వేళలో **అయిదవవంతు** దానితో కలిపి చెల్లించి అలా చేయవచ్చు (27:13). బహుశా ఈ 20 శాతం అపరాధ రుసుము అలాంటి నిర్లక్ష్య ప్రతిజ్ఞలు చేయకుండా ప్రజలను నిరుత్సాహపరచుటకు వేయబడినది. ఒకవేళ ఒక ప్రతిజ్ఞ చేయబడిన గాడిదను తిరిగి వెనుకకు పొందుటకు 20 శాతము అపరాధ రుసుము ఖర్చుగునని వారికి తెలిసియుంటే, వారు మ్రొక్కుబడి చేయకముందు మరింత జాగ్రత్తగా ఆలోచించియుండవచ్చు.

## దేవునికి అర్పించిన ఆస్తి యొక్క వెల (27:14-25)

**14ఒకడు తన యిల్లు యెహోవాకు ప్రతిష్ఠితమగుటకై దానిని ప్రతిష్ఠించినయెడల అది
మంచిదైనను చెడ్డదైనను యాజకుడు దాని వెలను నిర్ణయింపవలెను; యాజకుడు
నిర్ణయించిన వెల స్థిరమగును. 15తన యిల్లు ప్రతిష్ఠించిన వాడు దాని
విడిపింపగోరినయెడల అతడు నీవు నిర్ణయించిన వెలలో అయిదవవంతు దానితో
కలుపవలెను; అప్పుడు ఆ యిల్లు అతనిదగును. 16ఒకడు తన పిత్రార్జితమైన
పొలములో కొంత యెహో వాకు ప్రతిష్ఠించినయెడల దాని చల్లబడు విత్తనముల కొల
చొప్పున దాని వెలను నిర్ణయింపవలెను. పందుము యవల విత్తనములు ఏబది
తులముల వెండి వెలగలది. 17అతడు సునాదసంవత్సరము మొదలుకొని తన
పొలమును ప్రతిష్ఠించినయెడల నీవు నిర్ణయించు వెల స్థిరము. 18సునాద
సంవత్సరమైన తరువాత ఒకడు తన పొలమును ప్రతిష్ఠించినయెడల యాజకుడు
మిగిలిన సంవత్సరముల లెక్క చొప్పున, అనగా మరుసటి సునాదసంవత్సరమువరకు
వానికి వెలను నిర్ణయింపవలెను. నీవు నిర్ణయించిన వెలలో దాని వారడి తగ్గింపవలెను.
19పొలమును ప్రతిష్ఠించినవాడు దాని విడిపింపగోరినయెడల నీవు నిర్ణయించిన వెలలో
అయిదవ వంతును అతడు దానితో కలుపవలెను. అప్పుడు అది అతనిదగును.
20అతడు ఆ పొలమును విడిపింపనియెడలను వేరొకనికి దాని అమ్మినయెడలను మరి
ఎన్నటికిని దాని విడిపింప వీలుకాదు. 21ఆ పొలము సునాదసంవత్సరమున
విడుదలకాగా అది ప్రతిష్ఠించిన పొలమువలె యెహోవాకు ప్రతిష్ఠితమగును; ఆ
స్వాస్థ్యము యాజకునిదగును. 22ఒకడు తాను కొనిన పొలమును, అనగా తన
స్వాస్థ్యములో చేరనిదానిని యెహోవాకు ప్రతిష్ఠించినయెడల 23యాజకుడు
సునాదసంవత్సరమువరకు నిర్ణయించిన వెల చొప్పున అతనికి నియమింపవలెను. ఆ
దినమందే నీవు నిర్ణయించిన వెల మేరచొప్పున యెహోవాకు ప్రతిష్ఠితముగా దాని
చెల్లింపవలెను. 24సునాదసంవత్సరమున ఆ భూమి యెవని పిత్రార్జితమైనదో వానికి,
అనగా ఆ పొలమును అమ్మినవానికి అది తిరిగిరావలెను. 25నీ వెలలన్నియు పరిశుద్ధ
స్థలముయొక్క వెలచొప్పున నిర్ణయింపవలెను. ఒక తులము ఇరువది చిన్నములు.**

జంతువులను మనుష్యులను మ్రొక్కుబడి చేయుటతోపాటుగా, ఇశ్రాయేలీయులు కొన్నిసార్లు ఇళ్లు పొలాలు వంటి ఆస్తులు యెహోవాకు సమర్పించేవారు. ఈ వచనములలో, మూడు సందర్భములు పరిగణించబడినవి. శాసనముల యొక్క వివరములలో అనేకము 25వ అధ్యాయములో నున్న సునాద సంవత్సరమునకు సంబంధించిన ఆజ్ఞలను కలిగియుంటాయి.

**వచనములు 14, 15.** *ఒక యిల్లును ప్రతిష్ఠించడం.* పరిగణించబడిన మొదటి సందర్భము **తన యిల్లు యెహోవాకు ప్రతిష్ఠించిన** ఒక మనుష్యుడు. **యాజకుడు** ఆ యిల్లుపై ఒక **వెల అది మంచిదా లేక చెడ్డదా** అనేదానిపై ఆధారపడి నిర్ణయించాలి.[11] మరియొక మాటలలో, అతడు ఆ యిల్లును ఒక "మంచి" యిల్లు ప్రమాణాలు యొక్క మేరకు - అది క్రొత్తదా లేక పాతదా, పెద్దదా లేక చిన్నదా, సరిగ్గా కట్టబడినదా లేక లేదా, మంచి స్థితిలో నున్నదా లేక పాడయినదా అనేదాని ప్రకారం "వెల"

నిర్ణయించాలి. ఈ వెల అప్పుడు మ్రొక్కుబడి చేసికొనిన వ్యక్తి యొక్క వెలను నిర్ధారించుటకు ఉపయోగించి ఒకవేళ అతడు **తన యిల్లును విడిపింపగోరినయెడల** - అదికాకుండా, ఒక అపవిత్ర జంతువు సందర్భములో వలె, అతడు **వెలలో అయిదవ వంతును** (ఇరవై శాతము) అతని ప్రతిజ్ఞ నుండి విడిపింపబడుటకు పూర్తి మొత్తము అతడు చెల్లించవలసి యుంటుంది.

**వచనములు 16-19.** *ఒక పొలమును ప్రతిష్ఠించుట.* ఒకవేళ ఒకడు ఒక పొలమును **యెహోవాకు ప్రతిష్ఠించిన** యెడల, అది, కూడ వెల నిర్ణయించబడాలి. దానియొక్క విలువ యాజకుని యొక్క తీర్పు చేత కాదుగాని, పొలమును నాటడానికి అవసరమైన **విత్తనముల** కొలచొప్పున నిర్ధారించబడాలి (అక్షరాల, "దానియొక్క విత్తనం ప్రకారం"). ఆ శాసనం విత్తనము కొరకు ఒక వెల ఏర్పరస్తుంది: **ఏబది తులముల వెండి వెలగల పందుము యవల విత్తనములు** (27:16).[12] అందువలన, ఒకవేళ రెండు పందుముల విత్తనముల ప్రతి సంవత్సరము పొలములో నాటడం అవసరమైతే, ఆ పొలము వంద తులముల వెండి వెల చేయవచ్చు.

ఈ మొదట వెల నిర్ణయించబడడం జరిగిన తరువాత, ఆ పొలము యొక్క వెల సునాద సంవత్సర కారణముగా సర్దుబాటు చేయవచ్చు. ఉనికిలో ఉన్న అనేకమైన అవకాశాలు:

1. ఒకవేళ మ్రొక్కుబడి చేసికొనిన ఇశ్రాయేలీయుడు **సునాద సంవత్సరము మొదలుకొని తన పొలమును ప్రతిష్ఠించినయెడల**, ఆ పొలము దానియొక్క పూర్తి **వెల** వద్ద నిర్ణయించబడవచ్చు (27:17). పైనున్న ఉదాహరణలో, ఆ పొలము వంద తులముల వెల నిర్ణయించబడుతుంది.

2. ఒకవేళ ఏ ఇతర సమయమందైన **అతని పొలమును ప్రతిష్ఠిస్తే**, దానియొక్క విలువ యాజకునిచేత, తరువాత **సునాదము** వరకు ఎన్ని సంవత్సరములు ఉన్నాయి అనేదానిపై ఆధారపడి సర్దుబాటు చేయవచ్చు (27:18). ఒకవేళ, ఇదే ఉదాహరణ ఉపయోగించుటకు, ఒక పొలము ఒక వంద తులముల వెల నిర్ణయించబడి దాని యజమాని దానిని సునాద సంవత్సరము కన్నా పది సంవత్సరముల తరువాత యెహోవాకు ప్రతిష్ఠిస్తాడు, అది ఎనభై తులముల వెల చేయబడవచ్చు. వాక్యము చెప్పుచున్నట్లుగా, ఆ పది సంవత్సరములు, **నిర్ణయించిన వెలలో దాని వారడి తగ్గింపవలెను.**

3. పొలము మ్రొక్కుబడి చేసుకొనిన ఆ వ్యక్తి తరువాత అతడు ఒకవేళ దానిని **విడిపింపగోరినయెడల,** యాజకుని చేత **నిర్ణయించబడిన వెలకు ఐదవ వంతు** (ఇరవై శాతము) కలిపి చెల్లించుట చేత అలాచేయవచ్చు. అతడు అలా చేసినప్పుడు, ఆ పొలము **అతనిదగును** (27:19). అతడు మరల ఆ పొలము యొక్క చట్టబద్ధ యజమాని అవుతాడు.

**వచనములు 20, 21. పొలము** యొక్క యజమాని ఒకవేళ దానిని **యెహోవాకు** ప్రతిష్ఠించి వేరొకనికి **అమ్మినయెడల** వివిధ నియమములు అన్వయించబడతాయి. ఒకసారి దానిని అతడి అమ్మిన తరువాత, అతడు దానిని **మరిఎన్నటికిని** విడిపింప వీలుకాదు. ఇంకా, తరువాత **సునాదసంవత్సరమున, ఆ పొలము** అతనికి కాని లేక అతని కుటుంబమునకుగాని వెనుకకు తిరిగిరాదు. ప్రతిష్ఠించబడిన ఒక పొలమును

అమ్మకట ద్వారా, దానికి అతడు అన్ని హక్కులు కోల్పోతాడు. ఆ పొలము బదులుగా, ఆయన యొక్క ఉద్దేశాల కొరకు వాడబడుటకు, **యెహోవాకు ప్రతిష్ఠించబడుతుంది**. అది యాజకుని యొక్క **స్వాస్థ్యము**, లేక ఆస్తిగా **వేరుచేయబడుతుంది**, అందువలన వారు, దేవుని యొక్క ప్రతినిధులుగా, దానిని దేవుని యొక్క సేవలో పనిచేయించుదురు.

**వచనములు 22-24.** *కొనుగోలుచేయబడిన ఒక పొలమును ప్రతిష్ఠించుట.* ఒక ఇశ్రాయేలీయుడు ఒక పొలములో సహజంగా తన స్వాస్థ్యములో **చేరనిదానిని** యెహోవాకు ప్రతిష్ఠించినయెడల (మరియు అందువలన **కేవలం సునాద సంవత్సరము** వరకు అతడు ఆ పొలమును కలిగియుండవచ్చు). ఒకవేళ అలాంటి పొలమును యెహోవాకు ప్రతిష్ఠించాలని అతడు ఎన్నుకొనిన యెడల, అది **యెహోవాకు ప్రతిష్ఠితముగా** పరిగణించబడి **యాజకుడు** దాని విలువను నిర్ధారించవచ్చు (27:22, 23). ఆ పొలమును ప్రతిజ్ఞ చేసినవాడు అప్పుడు యాజకులకు ఆ మొత్తమును చెల్లించాలి. Wenham, అలాంటి పొలము యెహోవాకు ప్రతిష్ఠించబడినప్పుడు, అది "యాజకునిచేత నిర్ధారించబడిన వెలకు వెంటనే విడిపింపబడాలి" అని చెప్పుచున్నాడు.[13] **సునాదసంవత్సరమున ఆ భూమి**, అసలైన యజమానికి తిరిగిఇవ్వబడాలి (27:24).

**వచనము 25.** ఈ శాసనాలలో కనుగొనబడిన విలువలలో ఉపయోగించబడిన **తులము** స్పష్టము చేయబడినది: అది **పరిశుద్ధస్థలము** యొక్క తులము, అది **ఇరువది చిన్నములకు** సమానమని ముందుకు నిర్వచించబడినది. ఇతర తులములు (వివిధ బరువుల యొక్క) వాడుకలో ఉంటుండగా, యాజకుడు అధికారిక తులము భారమును పరిశుద్ధ స్థలములో ఉంచాడు.[14] ఆ అధికారిక బరువు పొలములు, యిల్లు, జంతువులు, ప్రజల యొక్క వెలలో మరియు విడిపింపులో ప్రమాణముగా వాడబడినది.

## మ్రొక్కుబడిచేయని బహుమానములు (27:26-33)

**26అయితే జంతువులలో తొలిపిల్ల యెహోవాది గనుక యెవడును దాని ప్రతిష్ఠింపకూడదు; అది ఎద్దయిననేమి గొఱ్ఱమేకల మందలోనిదైననేమి యెహోవాదగును. 27అది అపవిత్రజంతువైనయెడల వాడు నీవు నిర్ణయించు వెలలో అయిదవ వంతు దానితో కలిపి దాని విడిపింపవచ్చును. దాని విడిపింపనియెడల నీవు నిర్ణయించిన వెలకు దాని అమ్మవలెను. 28అయితే మనుష్యులలోగాని జంతువులలోగాని స్వాస్థ్యమైన పొలములలోగాని తనకు కలిగినవాటన్నిటిలో దేని నైనను ఒకడు యెహోవాకు ప్రతిష్ఠించినయెడల ప్రతిష్ఠించినదానిని అమ్మకూడదు, విడిపింపను కూడదు, ప్రతిష్ఠించిన సమస్తము యెహోవాకు అతి పరిశుద్ధముగా ఉండును. 29మనుష్యులు ప్రతిష్ఠించు వాటిలో దేనినైనను విడిపింపక హతము చేయవలెను. 30భూధాన్యములలోనేమి వృక్షఫలములోనేమి భూఫలములన్నిటిలో దశమభాగము యెహోవా సొమ్ము; అది యెహోవాకు ప్రతిష్ఠితమగును. 31ఒకడు తాను**

**చెల్లింపవలసిన దశమభాగములలో దేనినైనను విడిపింప గోరినయెడల దానిలో అయిదవ వంతును దానితో కలుపవలెను. [32]గోవులలోనేగాని గొఱ్ఱ మేకల లోనేగాని, కోలక్రిందనడుచునన్నిటిలో దశమభాగము ప్రతిష్ఠితమగును. [33]అది మంచిదో చెడ్డదో పరిశోధింపకూడదు, దాని మార్చకూడదు. దాని మార్చినయెడల అదియు దానికి మారుగా నిచ్చినదియు ప్రతిష్ఠితములగును; అట్టిదాని విడిపింపకూడదని చెప్పుము.**

అధ్యాయము యొక్క ప్రధాన అంశము "మ్రొక్కుబడులు" గా ఉన్నది - ఇశ్రాయేలీయులు యెహోవాకు వారి ప్రతిజ్ఞలలో ఏమి చేర్చుదురు ఆ ప్రతిజ్ఞలను వారు ఎలా పరిపూర్ణము చేశారు. ఆ అంశముపై చివరి మాట ఇశ్రాయేలీయులు దేవునికి స్వచ్ఛందంగా చేసిన ప్రతిజ్ఞలలో ప్రజలు దేనిని చేర్చలేకపోయారు అనే దానిపై వివరణలు ఇస్తుంది. మూడు రకాల అలాంటి బహుమానాలు చర్చించబడినవి.

**వచనములు 26, 27.** ఇశ్రాయేలీయులు ప్రతిజ్ఞలలో **జంతువులలో తొలిపిల్లను** చేర్చకూడదు. ఎందుకు? ఎందుకనగా తొలిచూలు, **ఎద్దయినా లేక గొర్రెమేక అయిన**, అది అప్పటికే **యెహోవాదగును** (నిర్గమ. 13:1, 2, 12, 13 చూడుము). పవిత్ర జంతువుల యొక్క తొలిచూలు విడిపింపబడకూడదు, ఎందుకంటె అవి దేవునికి బలులుగా అర్పించబడతాయి. దానికి విరుద్ధముగా, **అపవిత్ర జంతువుల** యొక్క తొలిచూలు యాజకులకు దానికి **నిర్ణయించినవెలకు** కలిపి సంప్రదాయమైన 20 శాతము చెల్లించుటచేత విడిపింపబడుతుంది. ఒకవేళ ఆ జంతువు యొక్క యజమాని దానిని విడిపింపకపోతే, దానిని **అమ్మవలెను**, ఎందుకంటె అది ఒక అర్పణగా వాడబడదు. అమ్మినదానినుండి వచ్చిన సొమ్ము ప్రత్యక్షగుడారము యొక్క సేవలకు సహాకరించుటకు వాడబడుతుంది.

**వచనములు 28, 29.** ఒక ప్రత్యేక భావనలో దేవునికి అంకితము చేసికొనిన వ్యక్తులు స్వాస్థ్యముల గూర్చి ఈ వచనములు మాటలాడతాయి. శాసనము ప్రజలు స్వచ్ఛందముగా యెహోవాకు వారి ప్రతిజ్ఞలలో ప్రతిష్ఠించిన వస్తువులు ముందుగా చర్చించబడినవి, కాని ఈ ఆజ్ఞ ఏదో ప్రత్యేకమైనదానిని చేరుస్తుంది.

**ఒక మనుష్యుడు యెహోవాకు ప్రతిష్ఠించిన** విషయాలను ఈ వచనములు చేయాలి. అనువాదము చేయబడిన "ప్రతిష్ఠించబడిన" అనే పదము హెబ్రీ పదమైన חֵרֶם (*చెరం*) సంబంధించినది, దాని అర్థము "నాశనమునకు అంకితము చేయబడినది" లేక "నిషేధం క్రింద ఉన్నది." KJV ఆ పదమును "అంకితం చేయబడిన విషయము" మరియు దానికి సంబంధించిన క్రియ "అంకితం." ఇది చెప్పుచున్నది, "అంకితము చేయబడని ఏ విషయము, ఒక మనుష్యుడు యెహోవాకు అంకితం చేయకూడదు." NRSV, "ఒక వ్యక్తి స్వంతముకానిది ఏదియు నాశనము కొరకు యెహోవాకు అంకితముచేయబడును" అని అనువదిస్తుంది. ఆ విభాగమునకు చెందినది ఏదైనా **అమ్మకూడదు లేక విడిపింపకూడదు.** అయితే, అది **హతము చేయుటకు ప్రతిష్ఠించబడి అది యెహోవాకు అతిపరిశుద్ధముగా ఉండును.**

వచనము 29 "హతము చేయుటకు ప్రతిష్ఠించబడిన" ఒక వ్యక్తి గూర్చి అదే సూచనలను ఇస్తుంది. అతడు **విడిపింపబడకూడదు**; అతడు **హతము చేయబడాలి.**

ప్రశ్న ఏమిటంటే "ఒక ఇశ్రాయేలీయుడు తనకు చెందిన వస్తువులను

నాశనమునకు అంకితం చేయాలి?" ప్రతిజ్ఞ యొక్క ఒక విభిన్న రకము కొరకు ఇది ఒక పేరుపరచిన విభాగమా? ఒక మనుష్యుడు తన స్వంతమైన - ఒక పశువును - మ్రొక్కుబడిచేసి, లేక "ప్రతిష్ఠచేసి," దానిని నాశనము చేయుటకు ప్రతిజ్ఞ చేస్తాడా? ఒకవేళ అలాగైతే, ఈ నిబంధనలు "నిషేధము క్రిందనున్న" ఆ వస్తువల కొరకు దేనినైన ప్రత్యామ్నాయముగా నివారిస్తాయి. అతడు వాటిని హతము చేయాలి లేక వాటిని హతము చేయించాలి.

ఈ ఆజ్ఞచేత యెహోవా ఏమి ఉద్దేశించాడో అది వీలుపడనట్లు కనిపిస్తుంది. ఎవరైనా మరియొకరి ప్రాణమును తీయుటకు ధర్మశాస్త్రము నిషేధించినది.[15] ఎప్పుడైన ప్రజలు లేక వస్తువులు పాత నిబంధనలో ఇతర స్థలములలో "హతము చేయుటకు ప్రతిష్ఠించబడినప్పుడు," నిషేధము ఆరంభించినది, అది దేవుడు, మనుష్యుడు కాదు. ఒక వ్యక్తిగత ఇశ్రాయేలీయుని యొక్క అంకితము చేయబడిన వస్తువులు - మరిముఖ్యముగా మరియొక వ్యక్తి - నాశనమునకు దేవుడు ఆమోదించడం నమ్మడానికి కష్టతరము.

అప్పుడు, వాక్యభాగము యొక్క అర్థము ఏమిటి? "నాశనమునకు అంకితం" చేయబడిన వస్తువులపై ఆధీనం ఒక ఇశ్రాయేలీయుడు ఎలా కలిగియుంటాడు? రెండు అవకాశాలలో ఏదైనా ఆ వాక్యభాగమును వివరించవచ్చు.

ఒక అవకాశము ఏదనగా "నాశనమునకు అంకితం చేయబడిన" విషయాలు అయితే నిరంతర పాపము వలన (ఒక మనుష్యుని విషయంలో) గాని లేక విగ్రహారాధనతో వారి సంబంధము వలన గాని (జంతువులు పొలముల విషయములో) నాహ్స్నము చేయబడవలసిన విషయాలు.[16] C. F. Keil మరియు F. Delitzsch ఈ ఆజ్ఞ అంకితము చేయబడిన వ్యక్తులు హతము చేయబడుట కొరకు మరియు జీవంలేని వస్తువులు అయితే పరిశుద్ధ స్థలమునకు ఇవ్వబడుటకు లేక నాశనము చేయబడుటకు పిలువబడినది అని వ్రాశారు. అప్పుడు వారు జతచేశారు,

> తరువాత జరిగినది, అనుమానం లేకుండ, కేవలం విగ్రహారాధికుల యొక్క లక్షణముతో . . . జరిగినది [ద్వితీ. 13:13-18]. అయితే, ఇది దీనినుండి అనుసరిస్తుంది, నిషేధము యొక్క ప్రతిజ్ఞ కేవలం వారిపై బంధించుచున్న జీవితం యొక్క పరిశుద్ధతను పట్టువదలకుండ నివారిస్తున్న వ్యక్తులతో సంబంధములో మాత్రమే చేయగలము; మరియు తన స్వంత ఇష్టము సంతోషమునకు కేవలం ఒక వ్యక్తి నిషేధమునకు ఒక మానవుని అంకితము చేయుటకు స్వేచ్ఛ కలిగియుండడు . . . దీనికి సాదృశ్యమైన ఒక విషయములో, కూడ, పశువులు పొలముల యొక్క యజమాని నిషేధము క్రింద అవి విగ్రహారాధన చేత అపవిత్రమగుట లేక అపవిత్రమైన ఉద్దేశాలకు దుర్వినియోగం చేయబడినప్పుడు మాత్రమే అనుమతించబడుతుంది.[17]

నిషేధము, అనుమానము లేకుండ దేవుని చిత్తమును ఒకరు నివారించిన ఒక సందర్భములో మాత్రమే ఉపయోగించారని, వారు చెప్పారు. ఇది "దానికదే నీతి న్యాయములో ప్రదర్శింపబడుటకు దేవుని యొక్క న్యాయమైన పరిశుద్ధత యొక్క ఒక క్రియ."[18]

మరియొక అవకాశము ఇక్కడ మాటలాడిన విషయాలు యెహోవా నిషేధములో

ఉంచిన యుద్ధములో తీసుకొనబడిన వస్తువులు (యుద్ధ కొల్లసొమ్ము); ఇవి యుద్ధములో బంధించబడిన వ్యక్తులను కూడ కలిగియుండవచ్చు. R. Laird Harris, "యెరికో యొక్క కొల్లసొమ్ము (యెహో 6:24) సౌలు దినము యొక్క అమాలేకీయులు (1 సమూ 15:3-9) అనేవి బాగా తెలిసిన ఉదాహరణలు. అలాంటి కొల్లసొమ్ము మరియు బంధీలు విడిపింపబడలేరు, అమ్మలేరు, లేక విమోచింపబడలేరు."[19] ఒకటి లేక అంతకన్నా ఎక్కువ "నాశనమునకు అంకితము చేయబడిన" ఈ విషయాలు యుద్ధము నుండి తిరిగివచ్చిన సైనికుడు వాటిని విడిపింపకుండ నాశనము చేయాలి (లేక బహుశ జీవంలేని వస్తువులను పరిశుద్ధస్థలమునకు ఇవ్వాలి). John H. Hayes చెప్పాడు,

> అంకితము చేయబడిన వస్తువులు . . . ప్రతిజ్ఞ చేయబడి విమోచనకుగాని అమ్మకానికి గాని అవకాశం లేకుండ దేవునికి ఇవ్వబడినవి. [ఉదాహరణల కొరకు, సంఖ్యా. 21:1-3; ద్వితీ. 13:13-18 చూడుము.] . . . అంకితము చేయబడిన వస్తువులు దేవాలయము యాజకత్వ స్వాస్థ్యము ("అతి పరిశుద్ధ") గా మారాయి లేక నాశనము చేయబడినవి (సంఖ్యా. 18:14; 21:2-3).[20]

వచనము 28లో **స్వాస్థ్యమైన పొలములకు** సంబంధించి యుద్ధములో తీసికొనబడినదని వచనము ఎలా సూచిస్తుంది అనేది అర్ధము చేసికొనుటకు కష్టము. బహుశా సూచన ఏదనగా అలాంటి ఒక పొలము యుద్ధములో తీసికొనబడి డబ్బుతో కొనుగోలుచేయబడినది. అలాంటి ఒక పొలము ఎలా "నాశనమునకు అంకితము చేయబడినదని" కూడ ప్రశ్నించవచ్చు. బహుశా ఇది వాడని అబద్ధము కావచ్చు; లేక, Hayes సూచించినట్లుగా, అది పరిశుద్ధ స్థలము యొక్క ఆస్తిగా మారవచ్చు, 27:21 చేత మద్దతుఇవ్వబడినట్లు కనబడు ఒక ఆలోచన, అది "ప్రతిష్ఠించబడిన ఒక పొలము," లేక "సమర్పించబడిన" (*చెరేం*) దానిగూర్చి మాటలాడుతుంది.

**వచనములు 30-33. దశమ భాగము**, పదియవ భాగము, ప్రతిజ్ఞలు చేయుటలో చేర్చుటకు కూడ అనర్థము, ఎందుకంటె ఆ దశమ భాగము దేవునికి ముందుగానే చెందినది. అది **యెహోవాది** అగుట వలన, ఒకరు దశమభాగమును అతడు దేవునికి స్వచ్ఛందముగా చేయు ప్రతిజ్ఞలో చేర్చలేరు (27:30).

యెహోవా మొదట ఇశ్రాయేలీయుడు యెహోవాకు తన పంటలో 10 శాతము ఇవ్వాలి, అతని పొలముల నుండి కోయబడిన ధాన్యాలు వృక్ష భూఫలములు నుండి కోయబడిన ఫలములు రెండింటి యొక్క పదియవ భాగము ఇవ్వాలి అని చెప్పాడు. ఒకవేళ అతడు దేవునికి ఇవ్వవలసిన ధాన్యములలో లేక ఫలములలో ఏదైనా **విడిపింప గోరినయెడల**, అతడు వాటి విలువతో కలిపి 20 శాతము చెల్లించుట చేత అలా చేయవచ్చు (27:31).

ఆ ఆజ్ఞ అలాగే ఇశ్రాయేలీయుడు అతని జంతువుల యొక్క 10 శాతము ఇవ్వాలని కూడ చెప్పుచున్నది. అది ఇంకను **గోవులలో లేక గొర్రె మేకల** యొక్క దశమ భాగము యాదృచ్ఛికంగా చేయుటకు ఎంపికను స్పష్టము చేస్తుంది. జంతువులు నడచుచుండగా, ప్రతి **పదవ** జంతువు యెహోవాకు ఇచ్చుటకు ఎన్నుకొనబడాలి. ఆ పదవ జంతువు **మంచిదో చెడ్డదో** పరిగణింపబడకూడదు,

మరియు అది మార్చకూడదు. అయితే, సమర్పించిన ఒక జంతువును వ్యవసాయకుడు **మార్పుచేయుటకు** ఒకవేళ కోరితే, అప్పుడు రెండు జంతువుకు దేవునికి ఇవ్వబడాలి. అవి రెండు దేవునికి **ప్రతిష్ఠితము**, మరియు అవి **విడిపింపకూడదు** (27:32, 33).

## ఒక సారాంశము (27:34)

**[34]ఇవి యెహోవా సీనాయికొండమీద ఇశ్రాయేలీయుల కొరకు మోషేకు ఇచ్చిన ఆజ్ఞలు.**

అధ్యాయము, పుస్తకముతో కలిపి, ఒక చివరి సారాంశముతో ముగించబడుతుంది.

**వచనము 34.** ఈ వాక్యము **యెహోవా** చేత **మోషేకు సీనాయి పర్వతము వద్ద ఇశ్రాయేలు ప్రజలకు** ఇచ్చిన ముందున్న అన్ని **ఆజ్ఞలను** సూచిస్తుంది.[21] అందువలన, పుస్తకము యొక్క అంతము దానియందంతట ఏమిచెప్పబడినదో దానిని నొక్కి చెప్పుచున్నది: లేవీయకాండములో కనుగొనబడిన ఆజ్ఞలు యెహోవా వద్దనుండి ఉద్భవించినవి! అందువలన అవి పాటించవలసినవి.

లేవీయకాండము యొక్క పుస్తకము మరియు దేవుడు సీనాయి పర్వతము వద్ద దేవుడిచ్చిన ఆజ్ఞలలో చాల వరకు లిఖించబడినవి ఇక్కడ ముగించబడతాయి. లేవీయకాండము వదలబడినచోట సంఖ్యాకాండము కొనసాగించబడుతుంది: దేవుడు, ఆయన యొక్క ఆజ్ఞలను ఇచ్చుట ద్వారా, వాగ్దాన దేశమునకు తరలుటకు సిద్ధపడవలెనని వారికి ఆజ్ఞాపించుచున్నాడు. సంఖ్యాకాండము 10:11-13లో ప్రజలు సీనాయి నుండి కనానుకు వారి ప్రయాణము ఆరంభించకముందు కేవలం మరికొద్ది ఆజ్ఞలు సంఖ్యాకాండము యొక్క ఆరంభ అధ్యాయాలలో కనుగొనబడతాయి.

## అన్వయము

### ఈరోజు ప్రతిజ్ఞలు చేయుట (అధ్యా. 27)

స్పష్టముగా, పాత నిబంధన మినహాయింపులో దేవునికి ప్రతిజ్ఞలు చేయబడేవి. ఈ నూతన నిబంధన కాలములోని దానిగూర్చి ఏమిటి? యేసు చెప్పాడు,

> "మరియు - నీవు అప్రమాణము చేయక నీ ప్రమాణములను ప్రభువునకు చెల్లింపవలెనని పూర్వీకులతో చెప్ప బడిన మాట మీరు విన్నారు గదా, నేను మీతో చెప్పునదేమనగా ఎంతమాత్రము ఒట్టుపెట్టుకొనవద్దు; ఆకాశము తోడన వద్దు; అది దేవుని సింహాసనము, భూమి తోడన వద్దు, అది ఆయన పాదపీఠము. . . . మీ మాట అవునంటే అవును, కాదంటే కాదు అని యుండవలెను; వీటికి మించునది దుష్టునినుండి పుట్టునది" (మత్తయి 5:33-37; 23:16-22 చూడుము).

యేసు ఆయన అనుచరులను ఎన్నడైనా ఒక ప్రతిజ్ఞ లేక ప్రమాణము చేయుటకు నిషేధించాడా? లేదు, ఆయన స్పష్టముగా వినువారికి ప్రభావము చూపుటకు అతిశయోక్తిని వాడుచున్నాడు. యేసు తనకుతానే ఆయన ప్రమాణము క్రింద ఉంచబడినప్పుడు ప్రధాన యాజకునికి సమాధానమిచ్చాడు (మత్తయి 26:63, 64). పౌలు సత్యమైన ప్రమాణాలను అతనియొక్క ప్రభావితమైన లేఖలలో చేర్చాడు (రోమా. 1:9; 1 కొరింథీ. 15:31; 2 కొరింథీ. 1:23; గలతీ. 1:20; ఫిలిప్పీ. 1:8; 1 థెస్స. 5:27).[22] ఇంకా, పౌలు ఒక ప్రతిజ్ఞ చేసి దానిని నిలబెట్టుకొనెనని అపొస్తలుల కార్యములు లిఖించాయి (అపొస్తలుల కార్యములు 18:18).

దేవునికి మనము "ప్రతిజ్ఞ" చేయవలసినది ఏదైనా ఉన్నదా? పొలములు? యిల్లు? వ్యక్తులు? ఒక భావనలో, క్రైస్తవులు వీటినన్నిటిని దేవునికి ఇచ్చుటకు "ప్రతిజ్ఞ" చేయాలి. ఒక దేవుని బిడ్డగా మారాక, క్రైస్తవుడు దేవుని యొక్క ఆస్తి; అందువలన, అతడు కలిగియున్నదంతయు కూడ దేవునికి చెందుతుంది. దాని నంతటిని అతడు దేవుని యొక్క మహిమకు తన తోటి మనుష్యుల లాభమునకు వాడాలి దానికంతటికి పైగా, అతడు తననుతాను దేవునికి అప్పగించుకోవాలి (2 కొరింథీ. 8:5), తన శరీరమును ఆయనకు "సజీవ యాగముగా . . . సమర్పించుకోవాలి" (రోమా. 12:1, 2).

పాత నిబంధన సమయాలలో "నాశనమునకు అంకితము చేయబడిన" వ్యక్తుల వలె క్రైస్తవులు ఉన్నారు. వారి పాపములను బట్టి హతము చేయబడుటకు వారు విచారముగా లేరు; గాని వారు యెహోవాకు అంకితము చేయబడి, ఆయనకు మరణమునకైనను జీవముకైనను ఆయనకు ఇవ్వబడిరి. క్రైస్తవులుగా, మన లక్ష్యము అలాంటి ఒక విధానములో దేవునిని మహిమపరచుటకు మన మరణములలో కూడ ఆయనను మహిమపరచాలి అని ఉండాలి. మనము ఆ విధముగా జీవించినప్పుడు, మనము పౌలుతో, "నామట్టుకైతే బ్రతుకుట క్రీస్తే చావైన లాభమే" అని చెప్పగలము (ఫిలిప్పీ. 1:21).

---

సూచనలు

[1]ఈ అధ్యాయము దేవునిచేత ప్రేరేపించబడి మోషే చేత వ్రాయబడినదని ఒకరు ఈ చిత్రమును నిర్వహించగలరు మరియు ఇంకను నమ్మగలరు. [2]John E. Hartley, *Leviticus*, Word Biblical Commentary, vol. 4 (Dallas: Word Books, 1992), 479. [3]Gordon J. Wenham, *The Book of Leviticus*, The New International Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1979), 336. ఆఖరి రెండు అధ్యాయాల మధ్యనున్న మరియొక సంబంధము మనుష్యులు (అధ్యాయము 27) కష్ట సమయాలలో ఒత్తిడిలో ప్రతిజ్ఞలు చేయుదురు, దేవుడు దేశముపైకి ఆయన శాపములను పంపినప్పుడు, అతికష్టము ఒత్తిడి సమయాలు సంభవిస్తాయి (అధ్యాయము 26). [4]Roy Gane, *Leviticus, Numbers*, The NIV Application Commentary (Grand Rapids, Mich.: Zondervan, 2004), 464. [5]Jacob Milgrom, "ఒక ప్రతిజ్ఞ దేవునికి ఒక వాగ్దానము, సాధారణంగా ఒక అర్పణ యొక్క, ఏదో అభ్యర్ధనకు స్పందనగా ఆయన సహాయముపై ఆగంతుకముగా చేయబడుతుంది - ఉదా. ఒక గమ్యము సాధించుటలో

విజయము కొరకు (cf. ఆది. 28:20-22; II సమూ. 15:7-12) లేక అనారోగ్యము లేక ఇతర నిస్పృహల నుండి తిరిగి ఆరోగ్యము పొందుట కొరకు (cf. కీర్తనలు 66:13-15)" (Jacob Milgrom, "The Book of Leviticus," in *The Interpreter's One-Volume Commentary on the Bible*, ed. Charles M. Laymon [Nashville: Abingdon Press, 1971], 84). [6]దేవుడు అబ్రాహాముకు అతని కుమారుని అర్పించమని ఆజ్ఞాపించుచున్నది (ఆది. 22:1-18) దేవుడు మానవ బలిని ఆమోదించుచున్నాడను ఆలోచనను ప్రోత్సహించదు. అబ్రాహాము ఒక అసాధారణమైన సందర్భము, మరియు యెహోవా యొక్క ఆజ్ఞ అతని విశ్వాసమును పరీక్షించుట కొరకు చేయబడినది. యెహోవా ఇస్సాకును బలియర్పించుటకు అతనిని అనుమతించలేదని జ్ఞాపకముంచుకొనుము. యెఫ్తా కుమార్తె యొక్క సందర్భము గాని (అది ఏవిధముగా అనువదించబడిన) దేవుడు మానవ అర్పణ కోరలేదని నిరూపిస్తాయి, భక్తిలేని ఇతర క్రియల కన్నా వివిధ న్యాయవాదులచేత దేవుడు వారి అనీతిమంతమైన క్రియలను ఆమోదించినట్లు ప్రదర్శిస్తాయి. [7]ఈ చిత్రము అనేక ఆధునిక సంస్కరణలలో అర్థము చేసికొనినట్లు కనబడుతుంది [8]NASBలో "వెలకట్టబడును" అనేది అది హెబ్రీ వాక్యములో లేదు గాని అనువాదకుల చేత అందించబడినదని సూచిస్తూ ఇటాలిక్ లో ఉంటుంది. ఈ సందర్భములో, అనువాదకుల యొక్క అదనపు కూర్పు స్పష్టము చేయడం కన్నా తికమక పెట్టవచ్చు. [9]R. K. Harrison, "మ్రొక్కుబడి చేసిన స్త్రీలు . . . ముప్పది తులములు విలువ కట్టబడియున్నారు, ఎందుకంటె బహుశా ఆరోగ్యవంతమైన పురుషుల కన్నా శారీరకంగా వారు తక్కువ బలము గలవారు" (R. K. Harrison, *Leviticus*, The Tyndale Old Testament Commentaries [Downers Grove, Ill.: Inter-Varsity Press, 1980], 235). [10]Ibid., 236.

[11]27:12లో ఉన్నట్లుగా, "లేదు . . . గాని" అనే పునరావృతమైన హెబ్రీ పదము అక్షరాల అర్థము "మధ్యన." [12]Milgrom ఒక విభిన్న చిత్రమును తీసికొన్నాడు: "a *homer*, ca. 5 bushels, *యవల విత్తనములను* ఒక పెద్ద స్థలములో చల్లి ఆ భూమిని హాస్యాస్పదంగా తక్కువచేస్తుంది, విత్తనము *విత్తుట* - అదే పదము - ఇక్కడ 'ధాన్యము' అని అర్థము మరియు దిగుబడి సూచిస్తుంది (cf. vs. 30)" (Milgrom, 84). [13]Wenham, 341. [14]"'పరిశుద్ధ స్థలము తులము' (వ. 25) స్థాపించబడిన ఒక బరువు. ప్రస్తుత ప్రభుత్వాలు బరువులు కొలతలపై వాటిని ప్రమాణముగా ఉంచుటకు ప్రభావితమైన అధికారం కలిగియున్నాయి. పురాతనకాలములో అలాంటి ప్రమాణము కష్టము" (R. Laird Harris, "Leviticus," in *The Expositor's Bible Commentary*, vol. 2, *Genesis-Numbers*, ed. Frank E. Gaebelein [Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1990], 653). [15]అయితే ఆత్మరక్షణలో లేక యుద్ధములో ఒక ప్రాణమును తీయుటకు, నిషేధము లేదు. [16]C. F. Keil and F. Delitzsch, *The Pentateuch*, vol. 2, trans. James Martin, Biblical Commentary on the Old Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1959), 485. [17]Ibid. [18]Ibid. [19]Harris, 651. [20]John H. Hayes, "Leviticus," in *Harper's Bible Commentary*, ed. James L. Mays (San Francisco: Harper-& Row, 1988), 181.

[21]ఈ సారాంశము 26:46 లో కనుగొన్న దానికన్నా క్లుప్తము అనేది 26 అధ్యాయము చివరన ఉన్న సారాంశము 1 అధ్యాయము నుండి 26 వరకు అన్వయించబడుతున్నది, కాని 27 అధ్యాయము చివరన ఉన్నది ఆ అధ్యాయమునకే అన్వయించబడుతుంది అనే వాస్తవమును ఇది సూచిస్తుంది. [22]Sellers S. Crain, Jr., *Matthew 1-13*, Truth for Today Commentary (Searcy, Ark.: Resource Publications, 2010), 181.

# అనుబంధం

## దేవుడు నియమించిన కాలములు మరియు ఇశ్రాయేలుకు విశేష సంవత్సరములు (లేవీ. 23; 25)

| *పేర్లు* | *లేఖన భాగం* | *మాసం (పవిత్ర సంవత్సరం)* | *వివరణ* |
|---|---|---|---|
| విశ్రాంతి దినము | 23:3 | (అన్ని) | ప్రతివారము విశ్రాంతి దినము |
| పస్కా మరియు | 23:5 | 1వ (నిసాన్/అబిబ్) | "గొప్ప విందు"— పస్కా గొర్రెపిల్లను భుజించుట |
| పులియని రొట్టెల పండుగ | 23:6–8 | 1వ (నిసాన్/అబిబ్) | మరియు విమోచనను వేడుకగా జరుపుకొనుట |
| ప్రథమ ఫలముల పండుగ (కోత/వారములు/పెంతెకొస్తు) | 23:15–22 | 3వ (సీవాను) | "మరిగొప్ప విందు" — ధర్మశాస్త్రమును ఇచ్చిన సమయమును జ్ఞాపకము చేసికొనుట |
| బూరల పండుగ | 23:23–25 | 7వ (టిష్రి/ఏతానీము) | "చిన్న విందు"— నూతన సంవత్సర దినము |
| ప్రాయశ్చిత్త దినము | 23:26–32 | 7వ (టిష్/ఏతానీము) | భుజించుట గాక ఉపవాస దినము |
| గుడారాల పండుగ (గుడారములు/సమకూర్చు) | 23:33–43 | 7వ (టిష్/ఏతానీము) | "గొప్ప విందు"— అరణ్యములో వలె గుడారములలో నివసించుట |
| విశ్రాంతి వత్సరము | 25:1–7 | | ఏడవ సంవత్సరము— భూమికి విశ్రాంతి ఇచ్చు సంవత్సరము |
| హిత వత్సరము | 25:8–55 | | యాభైయ్యవ సంవత్సరము—ఇశ్రాయేలు ఇశ్రాయేలు అంతటికి విమోచన వత్సరము |

# లేవీయకాండములో పది ఆజ్ఞలు

| *నిర్గమకాండము మరియు ద్వితీయోపదేశకాండములోని లేఖన భాగములు* | *ఆజ్ఞ* | *లేవీయకాండములోని సమాంతర* |
|---|---|---|
| నిర్గమ. 20:3; ద్వితీ. 5:7 | 1. యెహోవా గాక మరొక దేవుడు ఉండకూడదు | 19:4 |
| నిర్గమ. 20:4, 5; ద్వితీ. 5:8–10 | 2. విగ్రహములను చేసుకొనకూడదు ఆరాధించకూడదు | 19:4; 26:1 |
| నిర్గమ. 20:7; ద్వితీ. 5:11 | 3. దేవుని నామమును వ్యర్థముగా ఉచ్ఛరింపకూడదు | 18:21; 19:12; 21:6; 22:2, 32; 24:16 |
| నిర్గమ. 20:8–11; ద్వితీ. 5:12–15 | 4. విశ్రాంతి దినమును ఆచరింపవలెను | 19:3, 30; 26:2 |
| నిర్గమ. 20:12; ద్వితీ. 5:16 | 5. తల్లి తండ్రులను సన్మానింపుము | 18:7; 19:3; 20:9 |
| నిర్గమ. 20:13; ద్వితీ. 5:17 | 6. నరహత్య చేయరాదు | 19:16; 24:21 |
| నిర్గమ. 20:14; ద్వితీ. 5:18 | 7. వ్యభిచరింపవద్దు | 18:20; 20:10 |
| నిర్గమ. 20:15; ద్వితీ. 5:19 | 8. దొంగిలవద్దు | 19:11, 13 |
| నిర్గమ. 20:16; ద్వితీ. 5:20 | 9. నీ పొరుగువాని మీద అబద్ధ సాక్ష్యము పలుకకుము | 19:11, 16 (చూడండి 6:3) |
| నిర్గమ. 20:17; ద్వితీ. 5:21 | 10. నీ పొరుగువాని ఇల్లు ఆశింపకము | (చూడండి 18:20; 19:13) |